# ఏబిఎస్ పదజాలం

## నిర్వచించడం, వివరించడం







జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ
భారత ప్రభుత్వం

# ఏబిఎస్ పదజాలం

## నిర్వచన, వివరణ

2006


**ఆంధ్రప్రదేశ్ జీవవైవిధ్య మండలి**

6వ అంతస్తు, అరణ్య భవన్, రూమ్ నెం. 626, సైఫాబాద్,

హైదరాబాద్ - 500004, ఇండియా.

టెలిఫోన్: +040-23239885 ఫ్యాక్స్: 040-23239885

Email : apsbiodiversityboard@gmail.com

web: www.apsbiodiversity.ap.nic.in

కాపీరైట్@ ఎన్‌బిఏ, ఇండియా - 2013

సంకలనం

**డాక్టర్. పి. ధామ్సన్ జాకబ్ మరియు డాక్టర్ పి. ఉత్సవ్ కుమార్**

కృతజ్ఞతలు

ఈ కర పత్రాన్ని తయారు చేయడంలో ఎన్‌బిఏ ఛైర్మన్ డాక్టర్ బాలకృష్ణ పిసుపాటిగారు అందించిన తోడ్పాటు, ప్రోత్సాహానికి ధన్యవాదాలు తెలియజేసుకొంటున్నాం. అంతేగాక తన నిరంతరాయ మార్గదర్శకాన్ని, మద్దతును అందించిన ఎన్‌బిఏ కార్యదర్శి శ్రీ పి. అచిలేందర్ రెడ్డి, ఐఎఫ్ఎస్ గారికి మా ధన్యవాదములు. ఈ కరపత్రాన్ని ఖరారు చేయడంలో అవసరమయిన ఉత్పాదకాలను, వ్యాఖ్యానాలను సమకూర్చినందుకు డాక్టర్. కబీర్ భావకట్టే, డాక్టర్ సునీతా సుబ్రమణ్యన్, డాక్టర్ ప్రకాష్ నెల్లియత్, శ్రీ జె. బ్రెయిన్, శ్రీమతి లావణ్య విష్ణు సాగర్‌గార్లకు కృతజ్ఞతలు తెలియజేసుకొంటున్నాం. ఈ ప్రచురణను "దాని వినియోగం, ప్రయోజన పంపక నిబంధనలపై కేంద్రీకరణతో జీవవైవిధ్య చట్టం, నియమావళి అమలును బలోపేతం చేయడం" అనే యుఎన్ఇపి - జిఇఎఫ్ - ఎంఓఇఎఫ్ ఎబిఎస్" ప్రాజెక్టులో భాగంగా తయారు చేయడమయింది.

**చట్టబద్ధ సూచనిక**

ఈ పత్రంలో సమకూర్చిన సమాచారానికి నిర్దేశాలు, ఆధారాలను సమకూర్చేందుకు అన్ని జాగ్రత్తలను తీసుకోవడమయింది. ఏదేని లోపం లేదా తప్పు దొర్లినట్లయితే అది పూర్తిగా ఉద్దేశరహిత, అప్రధానమయినదిగా ఉంటుంది. ఈ పత్రంలో సమకూర్చిన సమాచారం ఎన్‌బిఏ యొక్క అభిప్రాయం, పరిశీలన లేదా దృక్పధంగా భావించరాదు.

**డిజైను & లే అవుట్**

శ్రీ సింగారం, ఎన్‌బిఏ

తదుపరి సమాచారం కోసం, దయచేసి సంప్రదించండి:

**ఛైర్మన్ / సభ్య కార్యదర్శి**
ఆంధ్రప్రదేశ్ జీవవైవిధ్య మండలి
6వ అంతస్తు, అరణ్య భవన్, రూమ్ నెం. 626, సైఫాబాద్,
హైదరాబాద్ - 500004, ఇండియా.

ముద్రణ :
**రెయిన్ బో ప్రింట్ ప్యాక్**
అమీర్‌పేట్, హైదరాబాద్ - 500 016
ఫోన్ : 040 - 23731620, 23741620

# ముందుమాట

అంతర్జాతీయ జీవవైవిధ్య ఒప్పందం (సిబిడి) క్రింద తన కర్తవ్యాలను నెరవేర్చేందుకు భారత ప్రభుత్వం 2002, జీవవైవిధ్య చట్టాన్ని చేసింది. ఈ ఒప్పందంలో భారతదేశ వనరుల సంరక్షణ, సుస్థిర వినియోగం, అట్టి వినియోగం ద్వారా ఒనగూరిన ప్రయోజనాలను అట్టి వనరుల వినియోగదారులు, కల్పించిన వారి మధ్య న్యాయోచితంగా పంపిణీ చేయడానికి సభ్యదేశంగా ఉంది. దేశం యొక్క జీవ వనరులను ఏ విధంగా పొందవచ్చు, వినియోగించవచ్చు, ప్రయోజనాలను పంచుకోవచ్చు అనే అంశాలపై భారతదేశంలో చట్టం, నియమావళి ఒక న్యాయపరమయిన చట్రాన్ని కల్పిస్తుంది.

దేశీయ జీవవనరులను వినియోగించుకొంటున్న విభిన్న భాగస్వామ్యులతో వున్న భారతదేశం వంటి అతి పెద్ద జీవవైవిధ్యం గల దేశంలో వినియోగం, ప్రయోజన పంపకం (ఏబిఎస్) అంశం ముఖ్యమైనది మాత్రమే కాకుండా సంరక్షణ, అభివృద్ధి కార్యాచరణను పెంపొందించడానికి ఔచిత్యాన్ని కలిగి వుంది.

జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ (ఎన్‌బిఏ) భాగస్వామ్యులు జాతీయ ఏబిఎస్ నిబంధనలను అర్థం చేసుకొని, పాటించేలా చూడటానికి జాతీయ, రాష్ట్ర, స్థానిక స్థాయిలలో విస్తృత శ్రేణి కార్యచరణలను అమలులోకి తీసుకొచ్చింది. "దాని వినియోగం, ప్రయోజన పంపక యంత్రాంగంపై కేంద్రీకరణతో జీవవైవిధ్య చట్టం, నియమావళి అమలును బలోపేతం చేయడం"పై యుఎన్‌ఇపి-జిఇఎఫ్-ఎంఓఇఎఫ్ (MoEF) ప్రాజెక్టు ద్వారా దేశంలోని ఐదు రాష్ట్రాలలో ఏబిఎస్ అంశాలపై సామర్థ్యం, అవగాహనను పెంచడానికి కృషి చేస్తున్నది. ఏబిఎస్ పదాలకు తక్షణ నిర్దేశాలను సమకూర్చడానికి, నిపుణయేతరులు అవగాహన చేసుకొనే భాషలో దానిని వివరించడానికి ఈ ప్రచురణను సంకలనం చేయడం జరిగింది. భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఏబిఎస్ అంశాలను చక్కగా అవగాహన చేసుకోవడంలో ఈ ప్రచురణ దోహదపడగలదని ఆశిస్తున్నాను.

**డాక్టర్ బాలకృష్ణ పీసుపాటి**
ఛైర్మన్
జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ, చెన్నై

# పరిచయం

భారతదేశం ప్రపంచంలోని 17 అతి పెద్ద జీవవైవిధ్య దేశాలలో ఒకటి. ఈ దేశాలలోని అధికభాగం జనాభా వారి జీవనోపాధి కోసం జీవవనరులపై ఇప్పటికీ నేరుగా ఆధారపడి వున్నారు. మొత్తం భూ విస్తీర్ణంలో 2.5 శాతంగా మాత్రమే వున్న భారతదేశం ప్రపంచంలో నమోదు చేసిన జాతులలో 8 శాతం జాతులను గుర్తించింది. ఇందులో లెక్కించలేని లక్షలాది జాతులు, ఉప జాతులు స్థానిక జాతుల రకాలు చేరి వున్నాయి

పర్యావరణం, జీవవైవిధ్యం, వర్తకం, మేధో సంపత్తి హక్కులకు సంబంధించిన ప్రపంచ, ప్రాంతీయ, జాతీయ స్థాయి విధానాలు, కార్యక్రమాలను అమలు పర్చడంలో భారతదేశం ఒక ముఖ్య భూమికను పోషిస్తున్నది. భారతదేశం కోసం సుస్థిర అభివృద్ధికి అనుసంధానంతో జీవవైవిధ్యం, సహ సంబంధ సంప్రదాయక పరిజ్ఞానం అనే రెండు ముఖ్య అంశాలపై దృష్టి సారించవలసి వుంది.

భారత ప్రభుత్వం 2002లో జీవవైవిధ్య చట్టాన్ని చేసి, 2004లో నియమావళిని ప్రకటించింది. చట్టం జీవవైవిధ్య సంరక్షణ, సుస్థిర వినియోగం, ప్రయోజనాల న్యాయోచిత పంపకం అంశాలపై దృష్టి సారిస్తుంది.

శాస్త్రీయ పరిశోధన, వాణిజ్య వినియోగాలు, జీవ సర్వే, జీవ వినియోగం, సంరక్షణ, ఇతర సుస్థిర వినియోగాలతో కలుపుకొని విభిన్న ఉద్దేశాల కోసం విశ్వసనీయ చరమోపయోక్తలచే జీవ, జన్యు సంబంధ వనరుల నియంత్రిత వినియోగం కోసం చట్టం వీలు కల్పిస్తుంది. చట్టం అమలు మూడు కార్య నిర్వహణ సంస్థలు అంటే జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ (ఎన్‌బిఏ), రాష్ట్ర జీవవైవిధ్య మండళ్లు (ఎస్‌బిబిలు), జీవ వైవిధ్య యాజమాన్య కమిటీలు (బిఎంసిలు) ద్వారా పర్యవేక్షించబడుతుంది.

ఈ చట్టం క్రింద ఏబిఎస్ నిబంధనల అమలులో భారతదేశంలో అవగాహన "చేస్తూ నేర్చుకోవడం" అనే విధానం ఆధారంగా ఉంది. ఇప్పటి వరకు ఏబిఎస్‌పై నూట పది చట్ట పరమయిన ఒపందాలను కుదుర్చుకోవడం జరిగింది.

ఏబిఎస్ పదాలు, నిర్వచనాలను తెలుసుకోవడానికి నిపుణులయేతరుల కోసం ఏబిఎస్ అంశంపై మరింత అవగాహన కల్పించడం ఈ ప్రచురణ ఉద్దేశం. నిర్వచనాలు, వివరణలతో కూడిన ఈ ఏబిఎస్ పదాల సంకలనం భారతదేశంలోను, చట్టం క్రింద ఏబిఎస్ నిబంధనల కార్యాచరణలో చక్కగా పాల్గొనడానికి సామర్థ్యాలను పెంచుతుందని భావిస్తున్నాం.

## ఏబిఎస్ పదజాలాల నిర్వచన, వివరణ

**వినియోగం** - పరిశోధన ఉద్దేశాల కోసం లేదా వాణిజ్య వినియోగం కోసం, లేదా జీవ సర్వే, జీవ వినియోగం కోసం జాతీయ అధికార పరిధిలోవు జీవ వనరులు లేదా దానికి సంబంధించిన సహ సంబంధ పరిజ్ఞానాన్ని పొందడం.

**ఒప్పందం** - ఒక ఒప్పందం అంటే చట్టపరంగా సమర్థతగల వ్యక్తుల మధ్య వారి గత లేదా భవిష్యత్తు కార్యాచరణలకు సంబంధించి వారి హక్కులు, విధులతో పరస్పరం కుదుర్చుకొన్న ఒక అవగాహన అని అర్థం. ఒకరికొకరి కోసం ప్రతిఫలంతో రూపుదిద్దుకొన్న ప్రతి వాగ్దానం, మరియు వాగ్దానాల సముహం ఒప్పందాలు ఉంటాయి.

**వ్యవసాయం** - ఆహారం, ఇతర మానవ అవసరాలు, లేదా ఆర్థిక లాభార్జన కోసం మొక్కలను పెంచుకొనే, జంతువులను సమకూర్చుకొనే నైపుణ్య విజ్ఞాన శాస్త్రం.

**వ్యవసాయ జీవవైవిధ్యం** - వ్యవసాయ సంబంధిత జాతులు, వాటి అటవీ సంబంధ భాగాల జీవావరణ వైవిధ్యం.

**ప్రయోజన హక్కుదారులు** - జీవ వనరులు, వాటి అనుబంధోత్పత్తుల సంరక్షకులు, అట్టి జీవ వనరులు వినియోగం, అట్టి వినియోగం, వర్తింపుతో సహ సంబంధం గల ఆవిష్కరణలు, పద్ధతులకు సంబంధించి పరిజ్ఞానం, సమాచారం సృష్టికర్తలు, హక్కుదారులు.

**ప్రయోజన పంపకం** - సంబంధిత స్థానిక సంస్థలు, ప్రయోజన హక్కుదారులు, అట్టి ఆమోదం కోసం దరఖాస్తు చేస్తున్న వ్యక్తి మధ్య పరస్పర అంగీకార నియమ నిబంధనలకనుగుణంగా వినియోగించుకొని జీవ వనరులు, వాటి అనుబంధోత్పత్తులు, వాటి వినియోగం, వర్తింపులతో సహ సంబంధం గల ఆవిష్కరణలు, పద్ధతులు, వాటికి సంబంధించిన పరిజ్ఞాన వినియోగం ద్వారా సమకూడిన ప్రయోజనాల (ఆర్థిక, ఆర్థికయేతర) న్యాయోచిత పంపకం. జీవవైవిధ్య చట్టం ప్రకారం ప్రయోజనాలను ఈ క్రింది విధంగా పంచుకోవచ్చు.

ఎ) మేధో సంపత్తి హక్కులకు ఉమ్మడి యాజమాన్యత హక్కును మంజూరు చేయడం.

బి) సాంకేతిక పరిజ్ఞానం బదిలీ

సి) ప్రయోజన హక్కుదారులకు ఉత్తమ జీవన ప్రమాణాలను సమకూర్చగలిగే అట్టి ప్రాంతాలలో ఉత్పత్తి, పరిశోధన, అభివృద్ధి యూనిట్లను ఏర్పాటు చేయడం

డి) జీవ వనరుల జీవ-సర్వే, జీవ వినియోగంలలో పరిశోధన, అభివృద్ధి అంశాలతో భారతీయ శాస్త్రవేత్తలు, ప్రయోజన హక్కుదారులు, స్థానిక ప్రజలను అనుసంధానం చేయడం.

ఇ) ప్రయోజన హక్కు దారులకు సహాయం అందించడానికి వెంచర్ కాపిటల్ ఫండ్‌ను ఏర్పాటు చేయడం.

ఎఫ్) ఆర్థిక, ఆర్థికయేతర వనరులు

**జీవ వైవిధ్య వారసత్వ స్థలాలు (బిహెచ్ఎస్)** - అడవి అలాగే పెంపుడు జాతులు లేదా అంతర్గత – నిర్దిష్ట కేటగిరీలు సమృద్ధిగా ఉండటం, ఉన్నత స్థల విశిష్టత, అరుదైన, ముప్పు తెచ్చేజాతులు, ప్రధాన జాతుల ఉనికి, పరిణామాత్మక ప్రాముఖ్యత గల జాతులు, గృహ సంబంధ / సాగు చేసిన

జాతులు , వాటి వంగడాల అటవిక పూర్వీకులు ఉనికి, శిలాజ గర్భాలు, గణనీయమయిన సాంస్కృతిక, నైతిక, లేదా సౌందర్య విలువలను కలిగి ఉండటానికి ప్రాతినిధ్యం వహించి గతంలో జీవ వనరుల అంశాలకు పూర్వ ఔన్నత్యాన్ని కలిగి ఉండటం, వాటితో మానవ సంబంధాన్ని సుదీర్ఘ నేపధ్యాన్ని కలిగివుంటూ లేదా కలిగి లేకుండా సాంస్కృతిక జీవ వైవిధ్యాన్ని కొనసాగించవలసిన ప్రాముఖ్యత వంటి సుసంపన్నమయిన జీవ వైవిధ్యాన్ని కలిగి వున్న భౌగోళిక, తీర ప్రాంత, దేశీయ జాలాలు, సముద్ర సంబంధ విశిష్ట, జీవావరణ పరంగా సున్నితమయిన పర్యావరణ వ్యవస్థలుగా సుస్పష్టపరిచిన ప్రాంతాలు.

**జీవవైవిధ్యం ప్రత్యేకింపు** - జీవ వైవిధ్యంలో "నికర నష్టం లేకుండా" కట్టుదిట్టం చేయడానికి వీలుగా అభివృద్ధి ప్రాజెక్టుల ద్వారా దెబ్బతినే జీవవైవిధ్యానికి అవశేష, నివారించదగని నష్టాన్ని పరిష్కరించడానికి ఉద్దేశించిన సంరక్షణ కార్యాచరణ. అభివృద్ధి కారకుల ప్రత్యేకింపులను ఉద్దేశించడానికి ముందే జీవవైవిధ్యానికి జరిగే నష్టాన్ని నివారించాలని, కనిష్టతరం చేయాలని మొదటి వారిని కోరాలి.

**జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు (బిఎంసి)** - భారతదేశ జీవవైవిధ్య చట్టం ప్రకారం జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు (బిఎంసిలు) స్థానిక సంస్థలచే వారి అధికార పరిధిలో ఏర్పాటు చేయబడిన కమిటీలుగా ఉంటాయి. వనరుల ఉనికి ప్రదేశాలను పరిరక్షించడం, భూ జాతులు, జానపద రకాలు, పెంపుడు జంతువులు, జాతులు, సూక్ష్మజీవుల సంరక్షణ. జీవ వైవిధ్యానికి సంబంధించిన పరిజ్ఞానాన్ని కాలక్రమంలో నమోదు చేయడంతో సహా జీవవైవిధ్య సంరక్షణ, సుస్థిర వినియోగం, ప్రమాణ పత్ర రచన అంశాలను పెంపొందించడానికి  బిఎంసిలను ఏర్పాటు చేయడమయింది. బిఎంసిలు స్థానిక స్థాయిలో చట్టబద్ధ సంస్థలుగా ఉంటాయి.

**జీవవైవిధ్యం** - అన్ని ఉత్పత్తి స్థానాల నుండి సజీవ జీవులలోగల విభిన్నత, వాటికి సంబంధించిన జీవావరణ పరమయిన సంక్లిష్టతలు. ఇందులో జాతుల పరిధిలోపు లేదా జాతులు, జీవావరణ వ్యవస్థల మధ్య గల వైవిధ్యం చేరి వుంటుంది.

**జీవ వనరులు** - మొక్కలు, జంతువులు, సూక్ష్మ జీవరాశులు లేదా వాటి భాగాలు, వీటి జన్యు సంబంధ పదార్థాలు, వాస్తవిక లేదా సంభావ్య వినియోగం లేదా విలువలతో అనుబంధోత్పత్తులు (విలువ ఆధారిత ఉత్పత్తులు మినహా). అయితే ఇందులో మానవ జన్యు సంబంధ పదార్థాలు చేరి వుండవు.

**జీవ-చౌర్యం**- యజమానులు లేదా స్థానిక ప్రజలు లేదా ప్రభుత్వం నుండి ముందస్తు అవగాహన సమ్మతి లేకుండా జీవ వనరుల వినియోగం

**జీవ-అన్వేషణ** - శాస్త్రీయ మరియు / లేదా వాణిజ్య ఉద్దేశాల కోసం అక్కడి నుండి పొందిన పరిజ్ఞానాన్ని వర్తింపచేసే ఉద్దేశానికై జీవావరణ మరియు / లేదా జన్యు సంబంధ పదార్థం సేకరణ, పరిశోధన వినియోగం. జీవ-అన్వేషణ ప్రకృతి నుండి లభించే ఆర్థిక పరంగా విలువైన జన్యు సంబంధ, జీవ రసాయన వనరుల శోధనకు పరిమితం చేస్తుంది.

**జీవ సాంకేతిక విజ్ఞానం** - జీవావరణ వ్యవస్థలు సజీవ జీవరాశులు లేదా నిర్దిష్ట వినియోగం కోసం తయారు చేయడానికి  లేదా పరిశోధన ఉత్పత్తులు లేదా ప్రాసెస్‌లు, అందుకు సంబంధించిన ఉత్పాదనల కోసం వినియోగాలకు వర్తింపు చేసేట్టి సాంకేతిక విజ్ఞానం.

**జీవ సర్వే, జీవ-వినియోగం** - వర్ణన, జాబితా పర్చడం, జీవ నిర్ధారణ అంశాలతో కలుపుకొని ఏదేని ఉద్దేశాల కోసం జీవావరణ వనరుల జాతులు, ఉపజాతులు, జన్యువులు, భాగాలు, ఖండాలను సర్వే చేయడం లేదా సేకరించడం.

**క్లియరింగ్ హౌస్ యంత్రాంగం** - పూర్తి కార్యావరణ పరమయిన సభ్యులు, భాగస్వాముల నెట్ వర్క్‌ను ఏర్పాటు చేయడానికి శాస్త్రీయ, సాంకేతిక సహకారం, పరిజ్ఞానాన్ని పంచుకోవడం, సమాచార మార్పిడి సదుపాయాలను కల్పించే, పెంపొందించే, ఒక సమర్ధవంతమైయిన సమాచార సేవ. (అంతర్జాతీయ జీవవైవిధ్య ఒప్పందం ద్వారా ఏర్పాటు చేయబడింది.)

**వాణిజ్య వినియోగం** - ఔషధాలు, పారిశ్రామిక ఎంజైములు, ఆహార రుచులు, సువాసనలు, అలంకరణ సామాగ్రి, రసాయనాలు, జిగుర్లు, రంగులు, జన్యు సంబంధ జోక్యం ద్వారా పంటలు, పశు సంపదను మెరుగు పర్చడానికి జన్యువుల వినియోగం వంటి వాణిజ్య పరమయిన వినియోగం కోసం జీవ వనరులను వినియోగించడం అని అర్థం. ఇందులో ఏదైన వ్యవసాయం, ఉద్యానవనాలు, కోళ్ల పరిశ్రమ, పాడి పోషణ పశు సంవర్థక, లేదా తేనేటీగల పెంపకంలో సంప్రదాయిక పెంపకం లేదా వాడుక పద్ధతులు చేరి వుండవు.

**అంతర్జాతీయ జీవవైవిధ్య ఒప్పందం (సిబిడి)** - ఈ తేది నాటికి 193 దేశాలు సభ్యులుగా కలిగి ఉండి 1993 డిసెంబరు 29వ తేదీన అమలులోకి వచ్చిన ఒక అంతర్జాతీయ ఒప్పందం. సిబిడి మూడు ఉద్దేశాలను కలిగి ఉంది. జీవవైవిధ్య సంరక్షణ, జీవవైవిధ్యంలోని అంశాల సుస్థిర వినియోగం, జన్యు వనరులు వినియోగం ద్వారా సమకూడిన ప్రయోజనాలను నిష్పాక్షిక, న్యాయోచిత పంపకం.

**ఉత్పత్తి దేశం** - జీవ వనరులు ఉత్పత్తి అయినట్టి దేశం. ఒక ఉత్పత్తి దేశం ఒక పదార్థ ఉత్పత్తికి ప్రాథమిక లేదా ద్వితీయ కేంద్రంగా ఉండవచ్చు.

**జన్యు వనరులను సమకూరుస్తున్నదేశం** - అడవి, పెంపుడు జాతుల రెండింటితో సహజ వనరుల నుండి సేకరించి లేదా ఆ దేశంలో ఉత్పత్తి అయిన లేదా కాకపోయిన సహజస్థానీయేతర వనరుల నుండి తీసుకొని జన్యు వనరుల ను సరఫరా చేస్తున్న దేశం.

**కల్టివర్** - ఉత్పత్తి చేసి సాగు క్రింద వుంచిన లేదా సాగు ఉద్దేశాల కోసం నిర్దిష్ట జాతిగా ఉన్న ఒక రకమయిన మొక్క

**ఉత్పాదితాలు** - అది అనువంశిక నిర్వర్తన యూనిట్లు కలిగిలేనప్పటికీ కూడా జన్యు సంబంధ ప్రక్రియ లేదా జీవావరణ లేదా జన్యు వనరుల జీవక్రియ ఫలితంగా సహజ సిద్ధంగా తటస్థించిన జీవ రసాయనిక సమ్మేళనం.

**ప్రత్యక్ష వినియోగ విలువలు** - అది కల్పించే సర్వీసు ద్వారా పర్యావరణ వ్యవస్థలో దానంతటే అదే కాకుండా మానవ జోక్యం ఇమిడి వుంటుంది. ఇది వినియోగించుకొనే విధంగా లేదా మత్స్య పరిశ్రమలు లేదా కలప వంటి సంగ్రహించే విధంగా ఉండవచ్చును. లేదా కొంత వినోద మరియు విద్యా కార్యాకలాపాలుగా వినియోగయేతర విధంగా కూడా ఉండవచ్చును.

**మచ్చిక చేసుకొనిన లేదా సాగు చేసిన జాతులు** - మానవులు వారి అవసరాలను తీర్చుకోవడానికి పరిణామాత్మక ప్రక్రియను ప్రభావిత పర్చేట్టి జాతులు.

**పర్యావరణ వ్యవస్థ** - మొక్కలు, జంతువులు, శిలీంద్రాలు సూక్ష్మజీవ రాశుల వర్గాల క్రియాశీలక సముదాయము, మరియు ఫంక్షనల్ యూనిట్‌గా పనిచేస్తున్న వాటి సహజ సంబంధ నిర్జీవ పర్యావరణం.

**పర్యావరణ వ్యవస్థ వైవిధ్యం** - జీవావరణ వర్గాలు, వాటి భౌతిక పర్యావరణ వైవిధ్యం. ఒక పర్యావరణ వ్యవస్థ పరిధిలోపు వైవిధ్యాన్ని జాతుల కూర్పు, భౌతిక స్వరూపం, ప్రాసెస్‌ల ద్వారా నిర్ణయించడమవుతుంది. ఇది జీవవైవిధ్యం యొక్క అత్యధిక స్థాయి.

**పర్యావరణ వ్యవస్థ సేవలు** - ఆహారం, సహజ సిద్ధ పీచులు, స్థిరంగా పరిశుభ్ర నీటి సరఫరా, చీడ పీడల నియంత్రణ, ఔషధీయ పదార్థాలు, వినోదం, వరదలు వంటి ప్రకృతి ఆపదల నుండి సంరక్షణతో సహా పర్యావరణ వ్యవస్థల నుండి ప్రజలు పొందుతున్న ప్రయోజనాలు. మానవ శ్రేయస్సులో భద్రత, జీవించగలిగిన జీవనోపాధి (ఆహారం, ఆశ్రయం, బట్టలు, ఇంధనం మొదలగునవి లేదా వాటిని కొనుగోలు చేయడానికి అవసరమయిన ఆదాయం) స్వేచ్ఛ, ఎంపిక, మంచి ఆరోగ్యం, మంచి సామాజిక – సాంస్కృతిక సంబంధాలు ఇమిడి వుంటాయి.

**పర్యావరణ వ్యవస్థ విలువ మదింపు** - పర్యావరణ వ్యవస్థ సరుకులు లేదా సర్వీసుల కోసం ఒక ఆర్థిక విలువను వ్యక్తపరిచే ప్రకియ. ఉదా - జీవవైవిధ్య విలువ, వరద సంరక్షణ, వినోద అవకాశం.)

**కర్మాగారం ద్వారం ధర** - కర్మాగారం వద్ద వర్తించే ధర. ఇందులో బట్వాడా, లేదా తదనంతర పన్నులు వంటి ఏవేని ఇతర ఛార్జీలు చేరి వుండవు.

**కర్మాగారం వద్ద విక్రయం** - కర్మాగారం కేంద్రం వద్ద బదిలీ జరిగే కర్మాగారం నుండి నేరుగా సరకుల విక్రయం.

**సహజ స్థానియేతర సంరక్షణ** - జీవవైవిధ్య అంశాలను వాటి సహజ సిద్ధ ఆవాసం వెలుపల సంరక్షణ (ఉదా: జూ, బొటానికల్ గార్డెన్, విత్తన బ్యాంకులు)

**జానపదరకం** - అభివృద్ధి చేసి, పెంచే రైతుల మధ్య అవగాహనతో మార్పిడి చేసుకొనిన 'సాగు చేసిన మొక్క రకం'

**అటవీ పర్యావరణ వ్యవస్థ** - ఒక నిర్వచిత సరిహద్దు లోపల పరస్పర ప్రభావశాలిగా ఉంటూ యావత్ అటవీ జీవరాశుల సమూహం ప్రజలతో కలిపి చెట్లు, పొదలు, మూలికలు, బ్యాక్టీరియా, శిలీంద్రాలు, జంతువులు వాటి పర్యావరణ పరమయిన అంశాలు (చుట్టు ప్రక్కల గాలి, నేల, నీరు, సేంద్రియ చెత్త చెదారం మరియు రాళ్లు ) ఇమిడి ఉండటం.

**ఫారం - I** – 2002, భారతీయ జీవవైవిధ్యం చట్టం క్రింద జీవవనరులు, సహ సంబంధ సంప్రదాయక పరిజ్ఞానాలను వినియోగాన్ని పొందడం కోసం (2004) జీవవైవిధ్య నియమావళిలోని 14వ నియమం క్రింద నిర్ణీత దరఖాస్తు ఫారం.

**ఫారం - II** – 2002, భారతీయ జీవవైవిధ్య చట్టం క్రింద వాణిజ్య ఉద్దేశాల కోసం పరిశోధన ఫలితాలను విదేశీయులకు, కంపెనీలకు, ఎన్ఆర్ఐలకు బదిలీ చేయడానికై జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ముందస్తు ఆమోదం పొందడానికి జీవవైవిధ్య నియామావళి (2004)లోని 17వ నియమం క్రింద నిర్ణీత దరఖాస్తు ఫారం.

**ఫారం - III** – 2002, భారతీయ జీవవైవిధ్య చట్టం క్రింద మేధోసంపత్తి హక్కుల కోసం దరఖాస్తు చేసేందుకు జాతీయ ప్రాధికార సంస్థ ముందస్తు ఆమోదం పొందడానికై జీవ వైవిధ్య నియామావళి (2004)లోని 18వ నియమం క్రింద నిర్ణీత దరఖాస్తు ఫారం.

**ఫారం - IV** – 2002 భారతీయ జీవవైవిధ్య చట్టం క్రింద వినియోగించుకొనిన జీవవనరులు, సహ సంబంధ సంప్రదాయక పరిజ్ఞానాన్ని తృతీయ పక్ష బదిలీ కోసం జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ముందస్తు ఆమోదం పొందడానికై జీవవైవిధ్య నియమావళి (2004)లోని 19వ నియమం క్రింద దరఖాస్తు ఫారం.

**జన్యు సంబంధ వైవిధ్యం** - స్వతంత్ర మొక్కలు, జంతువులు, సూక్ష్మ జీవులలో ఇమిడి వున్న జన్యు వైవిధ్య సమాచారం.

**జన్యు సంబంధ పదార్థం** - వంశపారంపర్య పంక్షనల్ యూనిట్లను కలిగి వున్న మొక్క, జంతువు, సూక్ష్మ జీవులు, ఇతర జాతి యొక్క ఏదేని పదార్థం.

**జన్యు సంబంధ వనరులు** - వాస్తవ జీవ వైవిధ్యంలో ఇమిడి వున్న జన్యు పదార్థం మరియు / లేదా సంభావ్య విలువ.

**మేధో సంపత్తి - మేధో సృష్టి**: ఆవిష్కరణలు, సాహిత్య, కళాత్మక పని, గుర్తులు, పేర్లు, ఉహా చిత్రాలు, కామర్స్‌లో ఉపయోగించిన డిజైనులు.

**అంతర్జాతీయంగా గుర్తించిన ధ్రువపత్రం** - జీవావరణ / జన్యు సంబంధ వనరులతో జత చేసిన ధ్రువపత్రం అంతర్జాతీయంగా చెల్లుబాటు అవుతుంది. ధ్రువపత్రంలోకి క్రింది కనీస సమాచారం ఉండాలి అవి.

ఎ) జారీ చేస్తున్న యంత్రాంగం, (బి) జారీ తేదీ, (సి) ప్రొవైడర్ (డి) ధ్రువపత్రం విశిష్ట గుర్తింపు.

(ఇ) ముందస్తు అవగాహన సమ్మతిని మంజూరు పొందినట్టి వ్యక్తి లేదా పదార్థం.

ఎఫ్) ధ్రువపత్రం ద్వారా వర్తింపు అయ్యే విషయ సమాచార లేదా జన్యువనరులు (జి) ఏర్పరచుకొన్న పరస్పర నియమ నిబంధనల నిర్ధారణ (హెచ్) ముందస్తు అవగాహనను పొందడమయిందని నిర్ధారణ (ఐ) వాణిజ్యం మరియు / లేదా వాణిజ్య యేతర వినియోగం.

**సహజ స్థానీయ పరిస్థితులు** - పర్యావరణ వ్యవస్థలు, సహజ స్థితి ఆవాసాల పరిధిలోపు జన్యు సంబంధ వనరులు వున్నట్టి పరిస్థితులు, మచ్చిక చేసుకొనిన లేదా సాగు చేసిన జాతుల విషయంలో అవి వాటి ప్రత్యేక ఆస్తులను అభివృద్ధి పర్చిన పరిసరాలు.

**సహజ స్థానీయ సంరక్షణ** - పర్యావరణ వ్యవస్థలు, సహజ ఆవాసాల సంరక్షణ, సహజ పరిసరాలలోని జీవించదగిన జాతుల జనాభా నిర్వహణ, రికవరీ, మచ్చిక చేసుకొనిన లేదా సాగు చేసిన జాతుల విషయంలో అది నాటి ప్రత్యేక ఆస్తులను అభివృద్ధి పర్చిన పరిసరాలు.

**ఉమ్మడి యాజమాన్యత** - రెండు పక్షాలు స్వంతంగా కలిసికట్టుగా వున్న ఆస్తి వనరులు హక్కుకు సంబంధించినది.

**జాయింట్ వెంచర్** - ఒక నిర్దిష్ట వ్యాపార సంస్థను నిర్వహించే నిమిత్తం రెండు లేదా అంతకంటే ఎక్కువ పక్షాలు కలిసి కట్టుగా చేరడానికి చేసుకొనే ఒక కాంట్రాక్టు ఒప్పందం. సంస్థ యొక్క లాభాలు, నష్టాలలో భాగాన్ని పంచుకోవడానికి అన్ని పక్షాలు అంగీకరిస్తాయి.

**భూజాతి** - ప్రాచీన రైతులు, వారివారసులచే పెంచబడినట్టి ప్రాచీన పంట రకం.

**లైసెన్సు ఫీజు** - ఏదైనా జీవ వనరును ఎగుమతి లేదా దిగుమతి కోసం లైసెన్సు పొందడానికై సమర్థ అధికారి వద్ద దాఖలు చేసిన దరఖాస్తును ప్రాసెసింగు చేయుటానికి విధించిన ఛార్జీ.

**సుస్థిర జీవనోపాధి** - ఒక జీవనోపాధిలో ఆహారం, ఆదాయం, ఆస్తులతో కలుపుకొని ప్రజలు, వారి సామర్థ్యాలు, వారి జీవన మార్గాలు ఇమిడి వుంటాయి. వనరులు, సరుకులు స్పష్టమయిన ఆస్తులుగా ఉంటాయి. క్లెయింలు, వినియోగం అస్పష్ట ఆస్తులుగా ఉంటాయి. ఒక జీవనోపాధి అది జీవనోపాధులపై ఆధారపడి వున్నట్టి స్థానిక, ప్రపంచ ఆస్తులను నిర్వహించినప్పుడు లేదా పెంచినప్పుడు ఇతర జీవనోపాధులపై నికర ప్రయోజన ప్రభావాలను కలిగి ఉన్నప్పుడు పర్యావరణ పరంగా సుస్థిరంగా ఉంటుంది. వత్తిడి, కలతలను తట్టుకొని, స్వస్థతను పొంది, భవిష్యత్తు తరాల వారికి అందించగలిగే ఒక జీవనోపాధి సామాజికంగా సుస్థిరంగా ఉంటుంది.

**స్థానిక జీవవైవిధ్య నిధి (ఎల్‌బిఎఫ్)** - ప్రభుత్వ స్వపరిపాలన సంస్థ పనిచేస్తున్న చోట రాష్ట్ర ప్రభుత్వంచే ప్రకటించిన ప్రతి ప్రాంతంలో ఏర్పాటు చేయబడిన నిధి. ఇందులో ఎన్‌బిఎ, ఎస్‌బిబిలచే మంజూరు చేసిన ఏదైనా గ్రాంటులు లేదా ఇచ్చిన రుణాలు, బిఎంసిలచే వసూలు చేసిన ఏవైనా ఫీజులు, రాష్ట్ర ప్రభుత్వంచే నిర్ణయించిన విధంగా ఇతర వనరుల నుండి అట్టి ఏవైనా మొత్తాలు ఇమిడి వుంటాయి. సంబంధిత స్థానిక సంస్థ అధికార పరిధిలోకి వచ్చే ప్రాంతాలలో జీవవైవిధ్యాన్ని సంరక్షించడానికి, పెంపొందించడానికి, కమ్యూనిటీ ప్రయోజనం కోసం ఎల్‌బిఎఫ్‌ను వినియోగించాలి.

**స్థానిక సంస్థలు** - ఏ పేరుతో పిలిచినప్పటికీ భారతరాజ్యాంగం క్రింద ఏర్పాటు చేయబడిన పంచాయతీలు, మున్సిపాలిటీలు, అమలులో వున్న ఏదైనా ఇతర చట్టం క్రింద ఏర్పాటు చేయబడిన ఏదైనా ఇతర ప్రభుత్వ స్వపరిపాలన సంస్థ.

**మెటీరియల్ బదిలీ ఒప్పందం (ఎంటిఎ)** - పొందిన పదార్థాన్ని ఏవిధంగా ఉత్పత్తి చేస్తారు, వినియోగిస్తారు. అలాగే ప్రయోజన పంపక సూత్రాల పాటింపు అంశాలపై జన్యు సంబంధ వనరుల ప్రొవైడరు, వినియోగదారు అంగీకరించిన పరిపాలక కార్య విధానాలు.

**ఆర్థిక ప్రయోజనాలు** - ప్రయోజనాలలో వసూలు చేసిన వినిమయ ఫీజు / సేకరించిన నమునా ఒక్కింటికి ఫీజు, ముందస్తు చెల్లింపులు, ప్రధాన చెల్లింపులు, రాయల్టీల చెల్లింపులు, వాణిజ్యీకరణ సందర్భంలో లైసెన్సు ఫీజు, ప్రత్యేక ఫీజు, జీతాలు, పరస్పరం అంగీకరించిన ఇతరములు, పరిశోధన నిధులు, సంబంధిత ఐపిఆర్‌ల జాయింట్ వెంచర్లు ఉమ్మడి యాజమాన్యతలు చేరి వుంటాయి.

**పరస్పర అంగీకార నిబంధనలు (ఎంఎటి)** - అన్వేషణ ఉద్దేశాల కోసం జన్యు వనరుల ప్రొవైడరు, వినియోగదారు మధ్య అంగీకరించిన నియమ నిబంధనలు.

**జాతీయ జీవవైవిధ్య నిధి ( ఎన్‌బిఎఫ్)** - కేంద్ర ప్రభుత్వం ఎన్‌బిఏకు ఇచ్చే అన్ని గ్రాంట్లు, రుణాలు, ఎన్‌బిఏకు అందే అన్ని ఛార్జీలు, రాయల్టీలు, కేంద్ర ప్రభుత్వంచే నిర్ణయించే విధంగా ఇతర వనరుల నుండి అందే ఇతర మొత్తాలతో ఇమిడి వుండే జాతీయ స్థాయిలో ఏర్పాటు చేయబడిన ఒక నిధి.

**జాతీయ ప్రధాన కేంద్రం** - జాతీయ ప్రధాన కేంద్రం సిబిడి సచివాలయంతో అనుసంధానం కోసం, జన్యు వనరుల వినియోగాన్ని కోరుకొంటున్న దరఖాస్తు దారులకు సమచారాన్ని లభ్యంగా వుంచడానికి జాతీయ స్థాయిలో బాధ్యత వహిస్తుంది.

**నికర విక్రయం** - రిటర్నులు, దెబ్బతిన్న లేదా కనబడకుండా పోయిన సరకుల అలవెన్సులు / అనుమతించిన ఏవేని డిస్కౌంట్లను తగ్గించిన తరువాత ఒక కంపెనీ పొందిన విక్రయ మొత్తం.

**ఆర్థికయేతర ప్రయోజనాలు** - ఆర్థికయేతర ప్రయోజనాలలో పరిశోధన, అభివృద్ధిని పంచుకోవడం, పరిశోధన, అభివృద్ధిలో ఫలితాల తోడ్పాటు సహకారం, ఉత్పత్తి అభివృద్ధిలో భాగస్వామ్యం, విద్య, శిక్షణలో తోడ్పాటు, సహకారం, జన్యు వనరుల సహజ స్థానీయేతర సదుపాయాలను అనుమతించడం, డేటాబేస్‌లు, రాయితీ ఒప్పందాలలో పరిజ్ఞానం, సమాచార బదిలీ, సామర్థ్యం పెంపు కార్యకలాపాలు, నిర్దిష్ట లక్ష్యిత శిక్షణ, ఎన్నుకోదగిన నిబంధనలపై శాస్త్రీయ సమాచారాన్ని వినియోగించుకోవడం, స్థానిక అభివృద్ధి ప్రణాళికలకు సహాయాలు, ఆర్థిక కార్యకలాపాలు, సామాజిక గుర్తింపు ఐపిఆర్‌ల ఉమ్మడి యాజమాన్యత ప్రయోజనాలు చేరి వుంటాయి.

**సాధారణంగా ట్రేడ్ చేసే సరకులు (ఎన్‌టిసిలు)** - కేంద్ర ప్రభుత్వం పర్యావరణ అడవులు మంత్రిత్వశాఖ 40వ విభాగం క్రింద 2002, జీవవైవిధ్య చట్టం పరిధి నుండి మినహాయించిన జీవ వనరులతో ఒక ప్రకటనను జారీ చేసింది. ఇవి ఒక నిర్దిష్ట ఉద్దేశాల కోసం కమోడిటీ ట్రేడ్‌లో ఉపయోగించే వనరులుగా ఉన్నాయి.

**పేటేంట్‌లు** - ఒక అవిష్కర్తకు ఒక నిర్దిష్ట కాల పరిమితి కోసం అట్టి అవిష్కరణ ప్రత్యేక వినియోగ హక్కులను అతనికి / ఆమెకు / వారికి ఇస్తూ మంజూరు చేసిన ఒక మేధో సంపత్తి హక్కు. అయితే అవిష్కరణను వెల్లడి ద్వారా సార్వజనీత చేయాలి. పేటెంట్‌లు ఏవీ స్వతహాగా దేనిని మంజూరు చేయలేవు. అయితే ఎవరేని వ్యక్తి ఆవిష్కరణను వినియోగించుకోవడం నుంచి నివారించే చట్టబద్ధ మార్గాన్ని మాత్రమే కల్పిస్తుంది. పేటేంట్‌లు నిర్దిష్టంగా దేశానికి చెందివుంటాయి.

**ప్రజా జీవ వైవిధ్య రిజిష్టర్లు (పిబిఆర్)** - స్థానిక వనరుల పరిజ్ఞాన లభ్యత, వాటి ఔషధీయ లేదా ఏదేని ఇతర వినియోగం, వాటితో సహ సంబంధం గల ఏదైనా ఇతర సంప్రదాయక పరిజ్ఞానంపై సమగ్ర సమాచారాన్ని కలిగి వున్న ఒక రిజిష్టరు 2002 భారతీయ జీవవైవిధ్య చట్టం క్రింద పిబిఆర్ తయారు చేయడం కర్తవ్యంగా ఉంది.

**ముందస్తు అనుమతి పొందిన సమ్మతి (పిఐసి)** - నిర్వచిత నిబంధనలపై జీవవనరుల వినియోగాన్ని మంజూరు చేయాలా అని నిర్ణయించేందుకు గల పరిపాలక కార్యవిధానాలు.

**రక్షిత ప్రాంతం** - నిర్దిష్ట సంరక్షణ ఉద్దేశాలను సాధించేందుకు రూపొందించిన లేదా క్రమబద్ధీకరించిన లేదా నియంత్రించిన ఒక భౌగోళికంగా నిర్వహించబడిన ప్రాంతం.

**ప్రొవైడర్** - జీవ వనరులను సమకూర్చే వ్యక్తి.

**రాయల్టీలు** - ఒక నిర్దిష్ట ఉత్పత్తి లేదా ప్రక్రియ కోసం పేటేంట్ హక్కును కలిగి వున్న ఆవిష్కర్తకు చెల్లింపు వనరులు. పేటేంట్ పొందిన ఉత్పత్తి లేదా ప్రక్రియను ఎవరో ఒకరు ఉపయోగించినప్పుడు రాయిల్టీలు ప్రాప్తిస్తాయి.

**పరిశోధన** - ఏదైనా వినియోగం కోసం ఉత్పత్తులను చేయడానికి లేదా మార్పు చేయడానికి జీవావరణ వ్యవస్థలు, సజీవ జీవరాశులు లేదా అందుకు సంబంధించిన నిష్పాదకాలు ఉపయోగించే ఏదైనా జీవ వనరు లేదా సాంకేతిక విజ్ఞానం వర్తింపును అధ్యయనం లేదా క్రమానుగుణ దర్యాప్తు చేయడం.

**రాష్ట్ర జీవవైవిధ్య మండళ్లు - (ఎస్‌బిబిలు)** - రాష్ట్ర ప్రభుత్వాలు జీవవైవిధ్యాన్ని సంరక్షించడానికి, జీవ వనరులు సుస్థిర వినియోగానికి, జీవ వనరులు వినియోగం ద్వారా సమకూడిన ప్రయోజనాల న్యాయోచిత పంపకానికి భారతీయ జీవవైవిధ్య చట్టంలోని 22వ విభాగం ప్రకారం ఏర్పాటు చేయబడిన రాష్ట్ర జీవ వైవిధ్య మండళ్లు సంఘటిత సంస్థలుగా వున్నాయి.

**రాష్ట్ర జీవ వైవిధ్య నిధి (ఎస్‌బిఎఫ్)** - ఎస్‌బిబికి మంజూరు చేసిన ఏవేని గ్రాంట్లు, రుణాలు, ఎన్‌బిఏ ఇచ్చిన ఏదైనా గ్రాంట్లు లేదా రుణాలు, రాష్ట్ర ప్రభుత్వంచే నిర్ణయించే విధంగా అట్టి ఇతర వనరుల నుండి ఎస్‌బిబికి అందిన అన్ని మొత్తాలను జమచేయడానికి వీలు కల్పించేందుకు రాష్ట్ర స్థాయిలో జీవవైవిధ్య చట్టం క్రింద ఏర్పాటు చేయబడిన నిధి.

**సుస్థిర వినియోగం** - జీవవైవిధ్యం దీర్ఘకాలిక క్షీణతకు దారి తీయకుండా తద్వారా వాటి సామర్థ్యాన్ని ప్రస్తుత, భావితరాల అవసరాలు, ఆకాంక్షలు తీర్చగలిగేలా నిర్వహించేందుకు అట్టి విధానంలో, అట్టి నిష్పత్తిలో జీవవైవిధ్య అంశాలను వినియోగించడం.

**సాంకేతిక మద్దతు బృందం (టిఎస్‌జి)** - వివిధ అంశాలు, సంబంధిత శాఖలు విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థలు, కళాశాలలు, పాఠశాలలు, ప్రభుత్వేతర సంస్థల నుండి నిపుణుల బృందం. టిఎస్‌జిని సాంకేతిక ఉత్పాదకాలను సమకూర్చేందుకు, మొక్కలు, జంతువుల గుర్తింపుపై బిఎంసిలకు సలహా ఇవ్వడం, పిబిఆర్ ప్రక్రియను పర్యవేక్షించడం, మదింపు చేయడం, రహస్య సమాచారాన్ని పరిశీలించడం, న్యాయ సంరక్షణపై సలహా ఇవ్వడం జీవవైవిధ్యంపై స్థానిక, బాహ్య నిపుణుల డేటాబేస్ నిర్వహించడం కోసం ఏర్పాటు చేయడమయింది.

**సాంకేతిక విజ్ఞానం బదిలీ** - జీవ సాంకేతిక విజ్ఞాన పరిశోధన కార్యకలాపాలతో సహా సాంకేతిక, శాస్త్రీయ పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలలో సభ్యులకు తోడ్పాటు, సహకారాన్ని అందించడం.

**తృతీయ పక్ష బదిలీ** - పీఐసి, ఎంఏటి మరియు / లేదా ప్రయోజన పంపక ఒప్పందాలలో గుర్తించిన విధంగా, వినియోగదారు కాకుండా ఒక పక్షానికి వినియోగం ద్వారా సమకూడిన పదార్థం, పరిజ్ఞానం మరియు / లేదా ఉత్పత్తుల బదిలీ.

**ముప్పువున్న జాతులు** - ముప్పువున్న జాతులు అంటే భవిష్యత్తులో అంతరించడానికి పోనివున్నట్టి ఏవైనా జాతులు (జంతువులు, మొక్కలు, శిలీంధ్రాలు మొదలగునవి.)

**వర్తకం** - వర్తకం అంటే కొనుగోలుదారుని నుండి మార్పిడిగా ఏదో ఒకదానిని పొందడం ద్వారా ఒక వ్యక్తి లేదా వ్యవస్థ నుండి మరొకరికి, సరుకులు, సర్వీసుల యాజమాన్యతను బదిలీ చేయడం అని అర్థం.

**వర్తక ఒప్పందాలు** - వర్తకానికి సంబంధించి వారి విధాన నిర్ణయాలను పరిమితం చేయడానికి లేదా మార్పు చేయడానికి రెండు లేదా అంతకంటే ఎక్కువ దేశాలు, వ్యక్తులు, లేదా సంస్థలు మధ్య సంప్రదింపులు జరిపిన ఒప్పందం.

**సంప్రదాయక పరిజ్ఞానం** - జీవవైవిధ్య సంరక్షణ, సుస్థిర వినియోగాన్ని సంబంధించి స్థానిక, దేశీయ వర్గాల పరిజ్ఞాన ఆవిష్కరణలు అలవాట్లు.

**ముందస్తు చెల్లింపులు** - ముందస్తు చెల్లింపులు అంటే ఒప్పందంపై సంతకం చేసిన సమయంలో అందించబడిన ఏదేని విలువ, సాధారణంగా నగదు అని అర్థం.

**ఎన్‌బిఎఫ్ వినియోగం** - జాతీయ జీవవైవిధ్యం నిధిని ప్రయోజన హక్కుదారులకు ప్రయోజనాలను క్రమబద్ధీకరించడానికి, జీవ వనరుల సంరక్షణ, వృద్ధి, వినియోగించుకొనిన అట్టి జీవవనరులు లేదా దానికి సంబంధించిన సహా సంబంధ పరిజ్ఞానం ఉన్నట్టి ప్రాంతాల అభివృద్ధి, స్థానిక సంస్థలతో సంప్రదించి ప్రాంతాల సామాజిక ఆర్థికాభివృద్ధి కోసం వర్తింప చేయాలి.

**విలువ ఆధారిత ఉత్పత్తులు** - గుర్తింపులేని, భౌతికంగా వేరు చేయలేని రూపంలో వున్నట్టి మొక్కలు, జంతువుల భాగాలు లేదా ఖండాలతో ఉన్నట్టి ఉత్పత్తులు.

**విశ్లేషణాలు**


1. బాలకృష్ణ, పి 2007. యుఎన్‌యు - ఐఏఎస్ పాకెట్‌గైడ్, జన్యు వనరుల వినియోగం, ప్రయోజన పంపకం, జీవ అన్వేషణ. అంతర్జాతీయ విశ్వ విద్యాలయం - ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్, జపాన్ వారిచే ప్రచురించబడింది.
(2002, జీవవైవిధ్య చట్టంలో నిర్దిష్ట వర్ణిన విధంగా సవరించబడినట్టి పాకెట్ గైడ్ నుండి స్వీకరించడమయింది.)
2. వెబ్‌స్టర్స్ న్యూ వరల్డ్ డిక్షనరీ, విల్లే పబ్లికేషన్స్ ఐఎన్‌సి.
3.1872, భారతీయ కాంట్రాక్టు చట్టంలోని 2 (ఇ)వ విభాగం.
4.క్రాప్ ఫామింగ్ రివ్యూ : టూవర్డ్స్ యస్ ఇన్‌ఫార్మ్‌డ్ అప్లికేషన్ ఆఫ్ సైన్స్ అండ్ అగ్రికల్చర్ (www.cropsreview.com)
5. 2002 జీవవైవిధ్య చట్టంలోని 13 (1)వ విభాగం.
6. 2002, జీవవైవిధ్య చట్టంలోని 2(ఎ)వ విభాగం.
7. 2002, జీవవైవిధ్య చట్టంలోని 21 (1&2)వ విభాగం.
8. 2009, జీవవైవిధ్య వారసత్వ స్థలాల ఎంపిక, నిర్వహణ కోసం మార్గ దర్శకాలు, 2011లో సవరించడమయింది. జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థచే ప్రచురించబడింది.
9. బెన్‌కాటే ఇటల్, 2004 జబిఎ మార్గదర్శకాలు, సమాచార పత్రం సిరీస్, 2011 బయోడైవర్సిటీ ఆఫ్ సెట్స్‌పై సమాచార ప్రమాణ పత్రం. దక్షిణ ఆఫ్రికా పర్యావరణ వ్యవహారాలు, అభివృద్ధి ప్రణాళిక విభాగంచే జారీ చేయబడింది.
10. 2002, జీవవైవిధ్య చట్టంలోని 41 (1)వ విభాగం.
11. 2002, జీవవైవిధ్య చట్టంలోని 2 (బి)వ విభాగం.
12. 2002, జీవవైవిధ్య చట్టంలోని 21 (సి)వ విభాగం.
13. 2002, జీవవైవిధ్య చట్టంలోని 2 (డి)వ విభాగం.
14. అంతర్జాతీయ జీవవైవిధ్య ఒప్పందం (www.cbd.int)
15. 2002, జీవవైవిధ్య చట్టంలోని 2(ఎఫ్)వ విభాగం
16. 2002, జీవవైవిధ్య చట్టంలోని 41(1)వ విభాగం
17. జన్యు వనరుల వినియోగం, సిబిడికి వాటి వినియోగం ద్వారా సమకూడిన ప్రయోజనాల నిష్పక్షిక, న్యాయోచిత పంపకంపై నాగోయ ప్రోటోకాల్. మాంట్రియల్‌లోని సిబిడి సచివాలయంచే ప్రచురించబడింది.
18. పర్యావరణ వ్యవస్థ సర్వీసుల ఆర్థిక, సామాజిక, జీవావరణ విలువ, లిటరేచర్ రివ్యూ, 2005 లండన్‌లోని ఎకనామిక్స్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ కన్సల్టెన్సీ వారిచే ప్రచురించబడింది.
19. సూపర్ గ్లాజరీ (www.superglossary.com)
20. అంథోని మిక్‌మైఖేల్, రాబర్ట్ బిట్ -అల్. ఎకోసిస్టమ్స్, హ్యూమన్ వెల్ బియింగ్: సట్ గ్లోబల్, అధ్యాయం-3, లింకింగ్ ఎకోసిస్టమ్ సర్వీసెస్, హ్యూమన్ బియింగ్.

21. స్టెఫెన్ సి. ఫార్బర్, రాబర్ట్ కాస్టంజా, మాథ్యూ ఎ. విల్సన్. ఎకనామిక్ అండ్ ఎకలాజికల్ ఎకనామిక్స్ 4 (2002), ఎలిసెవియర్ వారిచే ప్రచురించబడింది. సంపుటి 41, సంచిక - 3, పుటలు 375-392.
22. 2002 జీవవైవిధ్య చట్టంలోని 41 (1) బి వ విభాగం.
23. మెక్‌గ్రా-హిల్ డిక్షనరీ ఆఫ్ సైంటిఫిక్ అండ్ టెక్నికల్ టెర్మ్స్, 6వ ఎడిషన్, మెక్‌గ్రాహిల్ కంపెనీస్ ఇఎన్‌సి చే ప్రచురించబడింది. 2వ ఎడిషన్, న్యూయార్క్, యుఎస్ఏ.
24. 2004, జీవవైవిధ్య నియమావళిలోని 14వ నియమం
25. 2004, జీవవైవిధ్య నియమావళిలోని 17వ నియమం
26. 2004, జీవవైవిధ్య నియమావళిలోని 18వ నియమం
27. 2004, జీవవైవిధ్య నియమావళిలోని 19వ నియమం
28. డబ్లు ఐపిఓ వెబ్ సర్వీసు (www.wipo.int).
29. అంతర్జాతీయ జీవవైవిధ్య ఒప్పందంలోని 2వ పరిచ్ఛేదం
30. వెబ్ రీసోర్సు యుఆర్ఎల్ : (www.investorwords.com).
31. 2002, జీవవైవిధ్య చట్టంలోని 41 (1)సి వ విభాగం
32. పార్టనర్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ (www.partners.international.org).
33. 2002,జీవవైవిధ్యచట్టంలోని 43 (1) వ విభాగం
34. 2002, జీవవైవిధ్య చట్టంలోని 44 (2) వ విభాగం
35. 2002, జీవవైవిధ్య చట్టంలోని 2 (హెచ్) వ విభాగం
36. 2002, జీవవైవిధ్య చట్టంలోని 27 (1) వ విభాగం
37. పర్యావరణ, అడవుల మంత్రిత్వ శాఖ ప్రకటన, ఎస్ఓ. 2726 (ఇ) తేదీ: 26, అక్టోబర్, 2009
38. ప్రజా జీవవైవిధ్య రిజిస్టరు, 2009. ఎన్‌బిఏచే ప్రచురించబడింది.
39. 2002, జీవవైవిధ్య రిజిస్టరు, 2009. ఎన్‌బిఏచే ప్రచురించబడిన యుఎన్‌యు - ఐఏఎస్ ప్యాకెట్ గైడ్ నుండి స్వీకరించడమయింది.
40. 2002, జీవవైవిధ్య చట్టంలోని 2 (ఎం) వ విభాగం
41. 2002, జీవవైవిధ్య చట్టంలోని 23 వ విభాగం
42. 2002, జీవవైవిధ్య చట్టంలోని 32 (1) వ విభాగం
43. వికిపీడియా (http://en.wikipedia.org).
44. 2002, జీవవైవిధ్య చట్టంలోని 27 (2) వ విభాగం
45. 2002, జీవవైవిధ్య చట్టంలోని 2 (పి) వ విభాగం - విలువ ఆధారిత ఉత్పత్తులు.

## ఎన్‌బిఏ గురించి

భారతదేశం యొక్క 2002, జీవవైవిధ్య చట్టాన్ని అమలు పర్చడానికి 2003 సంవత్సరంలో జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థను (ఎన్‌బిఏ) ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్‌బిఏ ఒక చట్ట బద్ధ స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థ. జీవ వనరుల సంరక్షణ, సుస్థిర వినియోగం, జీవవనరుల వినియోగం ద్వారా సమకూడిన ప్రయోజనాల నిష్పాక్షిక న్యాయోచిత పంపకంపై కేంద్ర ప్రభుత్వం కోసం సదుపాయకర్తగా,నియంత్రిత, సలహా సంస్థగా విధులను నిర్వర్తిస్తుంది.

2002, జీవవైవిధ్య చట్టం జీవవైవిధ్య సంరక్షణ, వాటి అంశాల సుస్థిర వినియోగం జీవవనరుల వినియోగం ద్వారా సమకూడిన ప్రయోజనాల నిష్పాక్షిక, న్యాయోచిత పంపకం అంశాలపై కేంద్ర ప్రభుత్వానికి సలహా ఇవ్వడం. జీవవైవిధ్య వారసత్వ స్థలాలుగా 37వ విభాగం (1) ఉప విభాగం క్రింద ప్రకటించబోయే జీవవైవిధ్య ప్రాముఖ్యతగల ప్రాంతాల ఎంపికలో రాష్ట్ర ప్రభుత్వాలకు సలహా ఇవ్వడం. అట్టి వారసత్వ స్థలాల నిర్వహణకు చర్యలు సూచించడంపై దృష్టి సారిస్తూ ఎన్‌బిఏ లోని ఒక వికేంద్రీకృత వ్యవస్థ ద్వారా అమలు చేయాలని ఆదేశిస్తున్నది.

జీవ వైవిధ్య సంరక్షణ, వాటి అంశాల సుస్థిర వినియోగం, జీవ వనరులు వినియోగం ద్వారా సమకూరిన ప్రయోజనాల నిష్పాక్షిక, న్యాయోచిత పంపకానికి సంబంధించిన అంశాలపై కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఏవైనా మార్గదర్శకాలకు లోబడి రాష్ట్ర ప్రభుత్వాలకు సలహా ఇవ్వడపై రాష్ట్ర జీవ వైవిధ్య మండళ్లు దృష్టి సారిస్తాయి.

జీవవైవిధ్య మండళ్లు (ఎస్‌బిబిలు) భారతీయులచే ఏదేని జీవ వనరు వాణిజ్య వినియోగం లేదా జీవ సర్వే, జీవ వినియోగం కోసం చేసిన అభ్యర్థనలకు ఆమోదాలను ఇవ్వడం లేదా ఇతర విధంగా నిర్ణయించడం ద్వారా కూడా నియంత్రిస్తాయి. ఆవాసాల పరిరక్షణ, భూ జాతులు, జానపద రకాలు, కల్టివర్స్, పెంపుడు జాతులు, జంతుజాలం, సూక్ష్మ జీవరాశులు సంరక్షణ, జీవ వైవిధ్యానికి సంబంధించిన పరిజ్ఞానాన్ని కాలక్రమంలో నమోదు చేయడంతో సహా జీవ వైవిధ్య సంరక్షణ, సుస్థిర వినియోగం, ప్రమాణ పత్ర రచన అంశాలను పెంపొందించడానికి స్థానిక స్థాయి జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు బాధ్యత వహిస్తాయి.

ఎన్‌బిఏ తమిళనాడులోని చెన్నైలో తన ప్రధాన కార్యాలయంతో ప్రాధికార సంస్థ, సచివాలయము, ఎస్‌బిబిలు, బిఎంసిలు, నిపుణుల కమిటీలతో ఇమిడి వుండే ఒక చట్రం ద్వారా తన కర్తవ్యాలను నెరవేరుస్తుంది.

దానిని ఏర్పాటు చేసినప్పటి నుండి 26 రాష్ట్రాలలో ఎస్‌బిబిల ఏర్పాటుకు, స్థానిక స్థాయిలో 33,500 బిఎంసిల ఏర్పాటుకు సదుపాయాలను కల్పిస్తూ ఎన్‌బిఏ మద్దతు అందించింది.

## యుఎన్ఇపి - జిఇఎఫ్ - ఎంఓఇఎఫ్ ఎబిఎస్ ప్రాజెక్టు గురించి

భాగస్వామ్యుల సంస్థాగత, వ్యక్తిగత దైహిక సామర్థ్యాలను పెంచడం, 2002, జీవవైవిధ్య చట్టాన్ని, 2004, నియమావళిని సమర్థవంతంగా అమలుపర్చడం వినియోగం, ప్రయోజన పంపకం (ఎబిఎస్)పై యుఎన్ఇపి–జిఇఎఫ్–ఎంఓఇఎఫ్ ప్రాజెక్టు ఉద్దేశంగా ఉంది.

ఈ ప్రాజెక్టు ఎబిఎస్‌పై జిఇఎఫ్ క్రింద మొదటి జాతీయ ప్రాజెక్టుగా వుంది. దానిని ఆంధ్రప్రదేశ్, గుజరాత్, పశ్చిమ బెంగాల్, హిమాచల్ ప్రదేశ్, సిక్కిం అనే ఐదు రాష్ట్రాలలో అమలు పర్చడమవుతుంది. ఐదు రాష్ట్ర జీవవైవిధ్య మండళ్లు బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా (బిఎస్ఐ) జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జెడ్ఎస్ఐ) ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం (యుఎన్‌డిపి) ఐక్యరాజ్య సమితి పర్యావరణ కార్యక్రమం – డివిజన్ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ లా అండ్ కన్వెన్షన్ (యుఎన్ఇపి/డిఇఎల్‌సి), ఐక్యరాజ్య సమితి విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్సుడ స్టడీస్ (యుఎన్‌యు–ఐఎఎస్) వారి తోడ్పాటుతో ఎన్‌బిఎ ద్వారా ఈ ప్రాజెక్టును అమలు పర్చడమవుతున్నది.

ప్రాజెక్టు ప్రధాన అంశాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

- అటవీ, వ్యవసాయం, మాగాణి భూములు వంటి ఎంపిక చేసిన పర్యావరణ వ్యవస్థలలో ఎబిఎస్ కోసం వీలున్న సామర్థ్యం. వాటి విలువ మదింపుతో జీవవైవిధ్యం గుర్తింపు.
- 2002, జీవవైవిధ్య చట్టంలోని ఏబిఎస్ నిబంధనలను అమలు పర్చడానికి ఉపకరణాలు, పరిశోధనా పద్ధతులు, మార్గదర్శకాలు, ప్రణాళికల అభివృద్ధి.
- ఎబిఎస్‌పై ప్రయోగాత్మక ఒప్పందాలు.
- జాతీయ స్థాయిలో ఎబిఎస్ నిబంధనలకు సంబంధించిన విధాన నిర్ణయాలు, నియంత్రిత ప్రణాళికల అమలు, తద్వారా అంతర్జాతీయ ఎబిఎస్ విధాన నిర్ణయ అంశాలకు తోడ్పాటునందించడం.
- 2002, జీవవైవిధ్య చట్టంలోని ఏబిఎస్ నిబంధన అమలును బలోపేతం చేయడానికి సామర్థ్యం పెంపు.
- ప్రజా అవగాహన, చైతన్య కార్యక్రమాలను పెంచడం.

## యుఎన్ఇపి - జిఇఎఫ్ - ఎంఓఇఎఫ్ ఎబిఎస్ ప్రాజెక్టు గురించి

భాగస్వామ్యుల సంస్థాగత, వ్యక్తిగత దైహిక సామర్థ్యాలను పెంచడం, 2002, జీవవైవిధ్య చట్టాన్ని, 2004, నియమావళిని సమర్థవంతంగా అమలుపర్చడం వినియోగం, ప్రయోజన పంపకం (ఎబిఎస్)పై యుఎన్ఇపి–జిఇఎఫ్–ఎంఓఇఎఫ్ ప్రాజెక్టు ఉద్దేశంగా ఉంది.

ఈ ప్రాజెక్టు ఎబిఎస్‌పై జిఇఎఫ్ క్రింద మొదటి జాతీయ ప్రాజెక్టుగా వుంది. దానిని ఆంధ్రప్రదేశ్, గుజరాత్, పశ్చిమ బెంగాల్, హిమాచల్ ప్రదేశ్, సిక్కిం అనే ఐదు రాష్ట్రాలలో అమలు పర్చడమవుతుంది. ఐదు రాష్ట్ర జీవవైవిధ్య మండళ్లు బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా (బిఎస్ఐ) జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జెడ్ఎస్ఐ) ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం (యుఎన్‌డిపి) ఐక్యరాజ్య సమితి పర్యావరణ కార్యక్రమం – డివిజన్ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ లా అండ్ కన్వెన్షన్ (యుఎన్ఇపి/డిఇఎల్‌సి), ఐక్యరాజ్య సమితి విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్సుడు స్టడీస్ (యుఎన్‌యు–ఐఏఎస్) వారి తోడ్పాటుతో ఎన్‌బిఏ ద్వారా ఈ ప్రాజెక్టును అమలు పర్చడమవుతున్నది.

ప్రాజెక్టు ప్రధాన అంశాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

- అటవీ, వ్యవసాయం, మాగాణి భూములు వంటి ఎంపిక చేసిన పర్యావరణ వ్యవస్థలలో ఎబిఎస్ కోసం వీలున్న సామర్థ్యం. వాటి విలువ మదింపుతో జీవవైవిధ్యం గుర్తింపు.

- 2002, జీవవైవిధ్య చట్టంలోని ఏబిఎస్ నిబంధనలను అమలు పర్చడానికి ఉపకరణాలు, పరిశోధనా పద్ధతులు, మార్గదర్శకాలు, ప్రణాళికల అభివృద్ధి.

- ఎబిఎస్‌పై ప్రయోగాత్మక ఒప్పందాలు.